వర్షం కారణంగా రైతుల్లో ఆందోళన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్లలో గురువారం చిరుజల్లులు కురిశాయి. దీంతో రైతులు ఆందోళన చెందారు. మండలంలో ఇప్పటికే 40 శాతం వరికోతలు పూర్తయ్యాయి. 20శాతం మాత్రమే గాలికుప్పలు పెట్టారు. వర్షాలు కొనసాగితే ఆరుగాలం పండించిన పంట నేలపాలవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు అనుకూలించి పంట బాగా పండిందంటే అకాల వర్షాలతో పంట పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

చోరీ కేసులో తెలంగాణ వాసి అరెస్టు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్ : పట్టణంలో ద్విచక్ర వాహనాలతో పాటు కే.ఎల్.పురంలో ఓయ్ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లా మల్లేశ్వరం గ్రామానికి చెందిన నిందితుడు కుమ్మరి భాస్కరరావును ఒకటవ పట్టణ పోలీసులు అరెస్టు చేసినట్లు సిఐడి వెంకటరావు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడికి సంబంధించిన వివరాలను సీఐ వివరించారు. ఆరు కేసుల్లో నిందితుడి భాస్కరరావును ఈనెల 24న అరెస్టు చేసి, నాలుగు మోటారు సైకిళ్ళు, ఒక ఎల్ ఈడి టివి, ఒక జత బంగారు దిద్దులను స్వాధీనుపరచుకున్నట్లు చెప్పారు. సమావేశంలో ట్రైనీ ఐఎఎస్ పి.శ్రీకర్, ఎస్ఐలు అశోక్, భాస్కరరావు పాల్గొన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పనిచేసిన ఎస్ఐ అశోక్, హెచ్‌సిలు అచ్చిరాజు, ఎ.రమణ, కానిస్టేబుళ్లు పి.శివశంకర్, కే.శ్రీనివాసరావు, సిహెచ్. తిరుపతిరావు లను సిఐ వెంకటరావు అభినందించారు.

భూ అభివృద్ధి పనులు పరిశీలన

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని గుడివాడ గ్రామంలో జరుగుతున్న భూ అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకం ఏపీడి జనార్దన్ రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో గజపతి నగరం ఉపాధి హామీ పథకం ఏపీవో సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడల్లో మెరిసిన బాడంగి విద్యార్థులు

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం: విజయ నగరం జిల్లా కేంద్రం రాజీవ్ క్రీడా మైదానంలో విభిన్న ప్రతీభావంతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరుగు తున్న జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీల్లో బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దివ్యాంగ విద్యార్థులు తెంటు భవ్యశ్రీ 8వ తరగతి మానసిక దివ్యాంగుల విభాగంలో 50 మీ పరుగు పోటీలో తృతీయ స్థానం, బ్లైండ్ కేటగిరీలో ఎందవ ఇందు 7వ తరగతి 50 మీ పరుగు పోటీలో తృతీయ స్థానం సాధించారని వీరికి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3న బహుమతులు ప్రశంసా పత్రాలు విజయనగరంలో అందజేస్తారని పాఠశాల ప్రత్యేక ఉపాధ్యా యుడు కొల్లి ఈశ్వరరావు తెలిపారు. ప్రతిభ చూపిన దివ్యాంగులకు జిల్లా సహితవిద్యా సమన్వయకర్త సిరికి సూర్యారావు, హెచ్ఎం త్రినాథరావు, ఇంచార్జ్ హెచ్ఎం ఎస్ఎస్ఎం రమేష్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ధాన్యం కొనుగోలులో తప్పిదం జరిగితే.. క్షమించేదిలేదు

అధికారులను, సచివాలయ ఉద్యోగులను హెచ్చరించిన జేసీ మయూర్ అశోక్
ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఆనందగజపతి ఆడిటోరియంలో ప్రత్యేక శిక్షణ

ఒత్తిళ్లకు తలొగ్గొద్దు.. రైతులను ఇబ్బంది పెట్టొద్దు...

విశాలాంధ్ర-విజయనగరం : ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తప్పిదాలు జరిగితే క్షమించే ప్రస్తావనే లేదని సంబంధిత విభాగాల అధికారులను, సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్లను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా అత్యంత పారదర్శకంగా, కచ్చితంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. 2022-23 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై, వివిధ యాప్‌ల వినియోగంపై అవగాహన కల్పిస్తూ స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఒక్క రోజు ప్రత్యేక శిక్షణలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు, ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మనసు పెట్టి పని చేయాలని సూచించారు. శాంపిల్స్ సేకరించిన దగ్గర నుంచీ కొనుగోలు ముగిసే వరకు ప్రతి దశలో క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతగా వ్యవహరించాలని జేసీ సూచించారు. ప్రణాళికాయుతంగా వ్యవహరిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మిల్లర్లు, స్థానిక నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సమస్యలు సృష్టించవద్దని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని జేసీ ఈ సందర్భంగా ఉద్యోగులను, సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, శాస్త్రీయ దృక్పథంలో ప్రక్రియ కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవకతవకలకు పాల్పడినా, నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే ప్రతి ప్రక్రియకు, వీఏఏ, టీఏ బాధ్యత వహించాల్సి ఉంటుందని జేసీ స్పష్టం చేశారు. పత్రికల్లో ప్రతికూల వార్తలు ప్రచురితమైనా, రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారిపై, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని జేసీ హెచ్చరించారు. అనంతరం సివిల్ సప్లై డీఎం మీనాకుమారి, వ్యవసాయ శాఖ జేడీ వి.టి. రామారావు యాప్‌ల వినియోగంపై, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సచివాలయ ఉద్యోగులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు, వ్యవసాయ సహాయ అధికారులకు, వాలంటీర్లకు శిక్షణ అందజేశారు.

పేదల అభ్యున్నతే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : అన్నివర్గాల పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో 22, 23వ వార్డుల పరిధిలో గల మిలిటరీ కొలనీ, రాజమహల్, రామన్నదొరవలసలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆయన నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ వృద్ధులను మహిళలను పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు.అమ్మ ఒడి,వైయస్సార్ కాపు నేస్తం,ఆరోగ్యశ్రీ జగనన్న విద్యా దీవెన వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని వచ్చే ఎన్నికల్లో జగనన్నను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పర్యటించిన అనంతరం తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలను తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు వైస్ చైర్మన్లు గోళగాన రమాదేవి, చెలికాని మురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, 22వ వార్డు కౌన్సిలర్ తెంటు పార్వతీ, 23వ వార్డు కౌన్సిలర్ కొర్లపు రామారావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, బొబ్బిలి జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

భూముల కన్వెన్షన్‌కు పోటెత్తుతున్న దరఖాస్తులు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామి మీదుగా ఏర్పాటు కానున్న రైల్వే కారిడార్ నిమిత్తం నష్టపోతున్న భూముల యజమానులు ప్రస్తుతం తమ వ్యవసాయ భూముల కన్వర్షన్ నిమిత్తం రెవెన్యూ కార్యాలయానికి ధరఖాస్తులు చేసుకుంటున్నారు. మండలంలోని కిర్ల, జెడి వలస.జామి, వెంకటరాజుపాలెం, వెన్నె గ్రామాలకు సంభందించిన భూములు రైల్వే కారిడార్ ఏర్పాటులో భూములను సేకరించనున్నారు. దీంతో తమ భూములను వ్యవసాయ భూముల జాబితానుంచి వ్యవసాయేతర భుములుగా మార్చుకునేందుకు రైతులు స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారు. దీంతొ కార్యాలయానికి ధరఖాస్తులు పోటెత్తుతున్నాయి. ఇప్పటి వరకు 60 వరకు ధరఖాస్తులు రాగా, వాటిలో 40 వరకు రెవెన్యూ పరిశీలన చేసినట్లుగా తెలుస్తోంది. వీలైనంత త్వరగా ధరఖాస్తులను పరిశీలన చేసి ఆర్‌డివో కార్యాలయానికి పంపిస్తామని తహాశీల్దార్ జి. హేమంత్‌కుమార్ తెలిపారు.

శ్రీ సన్యాసేస్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,69,230

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఉత్తరాంధ్ర జిల్లాల్లో పురాతన ఆలయంగా ప్రసిద్ధి చెందిన ధర్మవరంలోని శ్రీసన్యాసేస్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,69,230లు వచ్చిందని ఆలయ ఈఓ బి.శ్రీనివాస్ తెలిపారు. ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వై.వి.రమణి పర్యవేక్షణలో శుక్రవారం హుండీలను తెరిచి నగదును లెక్కించారు. ఈ నగదు లెక్కింపు కార్యక్రమంలో గ్రామపెద్ద జి.పైడితల్లి, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-వేపాడ: ఉపాధ్యాయులు అంకితభావం తో పనిచేసి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి లింగేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని విద్యా శాఖ కార్యాలయంలో ఈనెల 24 నుండి నాలుగు రోజులపాటు నిర్వహించే (తర్ల) విద్యార్థుల స్థాయి ఆదరణ కార్యక్రమంను ఆయన శుక్రవారం పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 21 పాఠశాల ఉపాధ్యా యులు 4గురు సిఆర్పీలు 3,4,5 తరగతుల విద్యార్థులకు తెలుగు గణితం బోధనలపై అవగాహన కలిగించడం చదవడం, రాయడం గణిత చతుర్వత ప్రక్రియలపై అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ శిక్షణా కార్య క్రమంలో విద్యార్థుల స్థాయిని తెలుసుకొనుటకు ప్రతి పాఠశాలలోనూ బేసిక్ లైన్ పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాల ఆధారంగా విద్యార్థుల్లో ప్రగతి మెరుగుకు ఈ శిక్షణ అనంతరం ప్రతి పాఠశాలలోనూ ప్రతి 15 రోజులకొకసారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిఆర్పీలు కే.రమణమూర్తి, ఐ.రవికుమార్, డి.కోటేశ్వరరావు,వై.వెంకటలక్ష్మి,అయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే క్రీడాపోటీలు

విశాలాంధ్ర-బొండపల్లి: క్రీడాకారు ల్లో ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీల నిర్వహించడం జరుగుతుందని గజపతి నగరం ఎమ్మెల్యే అప్పల నరసయ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం బోండాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏపీ సీఎం స్పోర్ట్స్ మినీ టోర్నమెంటును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. క్రీడాకారులు జిల్లా రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి నియోజకవర్గం మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాలీబాల్ క్రికెట్ కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ఎంపీపీ చల్లమ నాయుడు ఎం సి చైర్మన్ వేముల ముత్యాల నాయుడు ఎంపీడీవో వేదవతి హై స్కూల్ హెడ్ మాస్టర్ సన్యాసిరాజు జిల్లా స్పోర్ట్స్ అధికారి అప్పలనాయుడు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగ వివక్ష కూడదు : ఏపీఎం

విశాలాంధ్ర-రామభద్రపురం: ఆడవారిపై మగ వారు లింగ వివక్ష చూప రాదని వైయస్సార్ క్రాంతి పథకం ఏపీఎం గాడి వెంకటరమణ అన్నారు. శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సచివాలయం, రైతు భరోసా కేంద్రం, మహిళా సంఘాల మహిళలతో జిల్లా డిఆర్‌డిఏ ఆదేశాల మేరకు వెబ్ఎక్స్‌పై ర్యాలీ నిర్వహించారు. ఇటీవల మహిళలపై అత్యాచారాలు పాల్పడివారిపై కఠిన శిక్షలు అమలుచేయాలని మహిళల డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సిసి రత్నాకర్ వైఎస్ఆర్ క్రాంతి పథకం మహిళలు. వివో ఏలు పాల్గొన్నారు.

సీఎం హామీతో ఇంద్రజకు తక్షణ వైద్యం

విశాలాంధ్ర-రేగిడి ఆమదాలవలస: రేగిడి ఆమదాలవలస మండలం చిన్న శిర్లాంకి చెందిన మీసాలఅప్పలనాయుడు, కృష్ణవేణిల కుమార్తె ఇంద్రజకు సీఎం జగన్ రెడ్డి హామీతో తక్షణమే జిల్లా కలెక్టర్ వైద్య సేవలు అందిస్తున్నారు. రాగోలు జేమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇటీవల శ్రీకాకుళం సీఎం పర్యటనలో సామాజిక కార్యకర్త సిద్దార్థ ఇంద్రజ వింత వ్యాధితో బాధపడుతుందని, వైద్య సేవలు అందించి, ఆదుకోవాలని కోరారు. వైద్య సేవలు అందిస్తున్నారు.

పరిశోధనాత్మకత మాత్రమే సృజనాత్మకతను పెంపొందిస్తుంది

ఏయూ వీసీ పివిజిడి ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-డెంకాడ : మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటి లిజెంట్ సెక్యూరిటీ అండ్ కమ్యూనికేషన్(ఎఐయసి-2022)పై రెండు రోజుల ఒకటవ అంతర్జాతీయ సదస్సును శుక్రవారం నవంబర్ కళాశాల ఆవరణలో ఘనంగా ప్రారంభించారు. ఐఐటి కోట, కాలిఫోర్నియా స్టేట్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిండి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ సహా సంస్థగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్టార్ట్ ప్ ల వృద్ధికి సంబంధించి పరిశోధన లు చేయాలన్నారు. అధ్యా పకులు విద్యార్థులు, పరిశోధనలను అంకుర సంస్థల నెలకొల్పటానికి రాష్ట్ర, జాతీయ ప్రభుత్వాలు సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. ప్రపంచ పరిణామ మార్పుల్లో పరిశ్రమ 4.0 యొక్క ప్రాముఖ్యత గురించి ఆయన ప్రసంగించారు. ఆన్లైన్‌లోని మరొక ముఖ్య అతిథి ఐఐటి కోట సిఎస్.ఇ విభాగం అసిస్టెంట్ డిపి జిసి చైర్మన్ ప్రియాంక మిశ్రా మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ కీనోడ్ స్పీకర్లు స్ట్రింగ రేనేచర్ కంప్యూటర్ సైన్స్ జనరల్ (ఎస్ఎన్‌సిఎస్) గురించి కాన్ఫరెన్స్ కోసం కరారు చేసిన పేపర్లను నాణ్యత గురించి చెప్పారు సదస్సుకు కన్వీనర్ వివి. రామారెడ్డిని అభినందించారు. ఇంజనీరింగ్ సైన్స్‌లో భవిష్యత్తును మరింత మెరుగుకు నూతన విద్యా విధానం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో చైర్మన్ పి శ్రీనివాసరావు వైస్ చైర్మన్ కే శివరామకృష్ణ కరస్పాండెంట్ సెక్రటరీ ఏ. రామారావు ప్రిన్సిపల్ వివి .రామారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం పెద్ద వీధిలో విష్ణు డెంటల్ కళాశాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-భోగాపురం: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లో గల విష్ణు డెంటల్ కళాశాల వారు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన దంత వైద్యం నిమిత్తం ఏర్పాటు చేస్తున్న 34వ దంత వైద్యశాలను భోగాపురం పెద్ద వీధిలో ఏర్పాటు చేశారు. ఈ దంత వైద్యశాలను విష్ణు డెంటల్ కళాశాల చైర్మన్ కె.వి. విష్ణురాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అధునాతన దంత వైద్యానికి చిరునామాగా నిలిచి సమాజానికి విశిష్టమైన దంత వైద్య సేవలు అందిస్తున్న విష్ణుదంత వైద్య కళాశాల భీమవరం వారి ఆధ్వర్యంలో విష్ణుదంత వైద్యశాలను భోగాపురంలో ప్రారంభించామని తెలిపారు. భోగాపురం చుట్టు ప్రక్కల ప్రజలు ఈ దంత వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీఈసీ సభ్యులు శ్రీనివాసరాజు కొమ్మూరు, కొమ్మూరు సుభూషణరావు, వైస్ ఎంపీపీ సూర్యనారాయణ రాజు, పడాల భాను ప్రకాష్, సుందర హరీష్, గుండపు సూరిబాబు, ఆళ్ల ఉదయ బాబు, డాక్టర్ కార్తీక్, డాక్టర్ ఆర్ వి రాజు తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం

మన్యం జిల్లా వైసీపీ నూతన అధ్యక్షులుగా శత్రుచర్ల పరీక్షిత్ రాజు

అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే జోగారావు, వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పార్వతీపురం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మన్యంజిల్లా పార్టీ అధ్యక్షులుగా వైసిపి సీనియర్ నాయకులు, కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణిభర్త శత్రుచర్ల పరీక్షిత్ రాజును నియమించిన సందర్భంగా శుక్రవారంనాడు పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్చములు అందచేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. వారందరికీ జిల్లా అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మూడు మండలాల జడ్పీటీసీలు మామిడి బాబ్జీ, అలజంగి రవికుమార్, బలగ రేవతమ్మ, ఎంపీపీలు గుడివాడ నాగమణి, మజ్జి శోభారాణి, బలగ రమణమ్మ, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాధరావు, మూడు మండలాల మరియు పురపాలక సంఘం పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, పాలవలస మురళీ కృష్ణ, బొంగు చిట్టిరాజు, బలగ శ్రీరాములునాయుడు, కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, నియోజకవర్గ స్థాయి వైసీపీ సీనియర్ నాయకులు భీమవరం కృష్ణమూర్తి, బలగ నాగేశ్వరరావు, తీళ్ళ సివున్నాయిడు, ముచ్చలసత్యం నాయుడు, గురురాజు, పోలఈశ్వర నారాయణ, అంబటి కృష్ణం నాయుడు, తెంటు వెంకట అప్పల నాయుడు, ఆర్వీ, ఎస్ రామకృష్ణ, గుడివాడ జగన్, గోళ్ళు పకీరు నాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు,స్టేట్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కష్టపడాలి : జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా నూతన అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షతు రాజు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాకు పార్టీ అధ్యక్షులుగా వైసిపి సీనియర్ నాయకులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ను నియమించిన సందర్భంగా శుక్రవారం పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి చిన మెరంగిలో జిల్లా అధ్యక్షుల కార్యాలయంలో పరీక్షిత్ రాజు ను ఎమ్మెల్యే జోగారావు తో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పుష్ప గుచ్చములు అందచేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజిపేట, సీతానగరం, పార్వతిపురం అర్బన్ మరియు రూరల్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అందరూ కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వీధి నాటకాల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-బెలగాం: జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై వీధి నాటకాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతోందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డా. బగాది జగన్నాథరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ 25వ తేదీ నుండి కళాజాత బృందాలతో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు కళా బృందాల ప్రదర్శనలను శుక్రవారం పార్వతీపురంలో ఆయన ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ థియేటర్స్ సంస్థ, సహృదయ నట సమాఖ్య అనే రెండు కళా బృందాలు ద్వారా మొత్తం 25 కార్యక్రమాలు ముందుగా ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహిస్తారని పేర్కొన్నారు.

కళాజాతల పర్యటన వివరాలు: ఈ నెల 26న సాలూరు, భామినిలోను, 28న సాలూరులోను, 29న మక్కువలోను, 30న గుమ్మలక్ష్మిపురం, మొండెంఖల్లు లోను, డిసెంబరు 1న కురుపాం, నర్సిలోను., 2వ తేదీన సివిని, కొమరాడ లోను., 3న పాలకొండ, సీతంపేట లోను., 6న సీతానగరం, బుర్జ లోను, 7న రావివలస, లక్ష్మీపురం లోను, 8న లక్ష్మీపురం, మాతుమురు లోను, 9న బలిజి పేట, గలావిల్లి లోను., 10న వీరఘట్టం లోను ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్, లెప్రసీ మరియు టీబీ) డా. ధవళ భాస్కరరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. జగన్మోహన్ రావు, డిప్యూటీ, డిఎంహెచ్ఓ డా. వినోద్, తదితర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ పునఃప్రతిష్టకు అంతా సిద్ధం

విశాలాంధ్ర-భామిని: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పున: ప్రతిష్టకు సర్వం సిద్ధమయింది. మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని 12వ తేదీన భారీ వాహనం ఢీ కొన్న ఘటనలో నేల కొరిగి విగ్రహం దెబ్బతింది. పాడైన విగ్రహాన్ని తిరిగి పున: ప్రతిష్టించేందుకు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దెబ్బతిన్న చోట సరిచేసి, రంగులు. మెరుగులు దిద్దుతున్నారు. యువజన సంఘ సభ్యులు కవిటి రాజు, చింతాడ చరణ్ యువత ఏర్పాట్లు చేస్తున్నారు.

లచ్చయ్యపేట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి

విశాలాంధ్ర-సీతానగరం: రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానఅధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లాలో సుడిగాలి పర్యటనచేసి తిరుగుప్రయాణంలో మండ లంలోని లచ్చయ్యపేటలో సచివాలయం లో ఓటరు నమోదు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శిం చారు. ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు గూర్చి ఆయన అడిగారు. పోలింగ్ కేంద్రాలు వారీగా మృతిచెందిన, వలసలువెళ్ళిన, రెండుసార్లు నమోదయిన ఓటర్ల వివరాలు పరిశీలించాలని, ఉంటే వెంటనే తొలగించాలన్నారు. యువఓటర్లను నమోదుకు అన్నిచర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రిమిటివ్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్ (పి.వి.టి.జి) ఓటర్లనమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.లింగ వైవిధ్యం (హిజ్రా) గల వారు, దివ్యాంగులు, నిరాశ్రయులు తదితరవిభాగాల్లో 18 సంవత్సరాలు దాటినవారినిగుర్తించి ఓటర్లుగా నమోదు చేయాలని సి.ఇ.ఓ సూచించారు. ఆయనతో కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా రెవెన్యూఅధికారి వెంకటరావు, ఆర్డీఓ హేమలత,తహాశీల్దార్ ఎన్వీ రమణ, డిప్యూటీ తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం, సర్పంచ్ చింతాడ కృష్ణ, ఆర్ ఐ రాజేష్, సెక్రటరీమురళి, గ్రామ రెవెన్యూ అధికారి కిరణ్, మహిళ పోలీసుప్రీతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దతు ధరకు విక్రయించండి

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించవద్దని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ హెచ్. అరుణ్ కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన పౌర సరఫరాల శాఖ కమీషనర్ పాలకొండ మండలం బెజ్జి రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ ధాన్యం కొను గోలు సమయంలో ధాన్యం తేమ శాతం ముందుగా పరిశీలించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గురించి స్పష్టమైన అవగాహన ఉండాలని, మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించవలసిన అవసరం లేదని చెప్పారు. సాధారణ రకం క్వింటాలు (100 కిలోలు) రూ.2,040/-, 75 కిలోలు రూ. 1,530/-, గ్రేడ్ 'ఏ' రకం (100 కిలోలు) రూ.2,060/-, 75 కిలోలు రూ.1,545/- రైతులు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని విక్రయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎండి నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి కెవిఎల్ ఎన్ మూర్తి, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఏపీజీఈఏ గౌరవాధ్యక్షులుగా సతీష్

విశాలాంధ్ర-పాలకొండ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) డివిజన్ గౌరవాధ్యక్షులుగా వై. సతీష్‌కుమార్‌ను నియమించారు. ఈయన సీతంపేట ఐటీడీఏ లో డీపీవోగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన ఎంటీఎస్ ఎంప్లాయిస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం ఏపీజీఈఏ పార్వతీపురం మన్యం జిల్లాకార్గ నైజింగ్ కార్యదర్శి ఎన్. భారత్ భూషణ్‌రాజు తాలూక అధ్యక్షులు, కార్యదర్శులు బి. జగదీష్, బి. గణేష్‌బాబు, కోశాధికారి పి.జయకుమార్, భోగి విశ్వేశ్వరరావు, వై.సతీష్‌ని కలిసి సత్కరించారు.

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి : ఎంపీడీవో గీతాంజలి

విశాలాంధ్ర-సీతంపేట: మండలం పెదరామ పంచాయతీ ప్రభుత్వం మంజూరు చేసినటువంటి గృహాలను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఎంపీడీవో గీతాంజలి గృహ నిర్మాణ యజమానులకు అవగాహన కల్పించారు. లబ్ధిదారులంతా పనులను త్వరగా ప్రారంభించినట్లయితే ప్రభుత్వం వారికి సకాలంలో గృహ నిర్మాణ బిల్లులను, సిమెంట్, ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్ తిరుపతిరావు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి పాఠశాలల సందర్శన

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: మండలంలో జిల్లా విద్యశా ఖధికారి డి.వి.రమణ మండలం లోని కారివలస, తాడికొండ ద్రవ్య పాఠశాలలు ప్రభుత్వంలో విలీనం అయినందున వాటి భౌతిక స్వరూపాన్ని, రికార్డులను పరిశీలించారు. అలాగే తాడికొండ ఆశ్రమ పాఠశాల లో పిల్లల విద్యాప్రమాణాలు అడిగి తెలుసుకున్నారు. అటు పిమ్మట మండల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ చేసి పిల్లల స్థితి గతులు అడిగి తెలుసు కున్నాయి. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరును తనికీ చేశారు. స్థానిక కె.జి.బి.వి. పాఠశాలను తనిఖీచేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని తెలియజేసారు. పిల్లలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం స్కూల్ పరిసరాలను పరిశీలిం చారు. 28 తేదీ నుండి పిల్లల హాజరు నమోదు 8 నుండి 10.30 ని. లోపు వెయ్యాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏ.యస్.ఓ, ఏ.యం.ఓ. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని పీహెచ్‌సీల్లో కొత్తయాప్‌లపై శిక్షణ

విశాలాంధ్ర-కొమరాడ : రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కొత్తగా ప్రవేశ పెట్టిన యాప్ లపై, హెల్త్ స్క్రీనింగ్‌లపై జిల్లా వ్యాప్తంగా శుక్రవారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు ఎఎన్ఎంలకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు కొమరాడ, కూనేరు, రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ఈ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. ఎఎన్ఎంలు ఏ మేరకు తెలుసుకున్నారో పరిశీలన చేశారు. ఇందులో ముఖ్యంగా ఆరు అంశాలపై ఎఎన్ఎంలకు శిక్షణ నిచ్చారు. వీటిలో గిరిజన వసతి గృహాల విద్యార్థులు హెల్త్ స్క్రీనింగ్, ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల ఫెసిలిటేషన్ యాప్, ఎన్.సి.డి పై రివ్యూ, లెప్రోసి లక్షణాలను గుర్తించి నమోదు చేసే యాప్, ఆన్మోల్ యాప్, చిన్నపిల్ల ల్లో శ్వాసకోశ వ్యాధులైన న్యుమోనియా సంబంధించిన శాన్స్ యాప్ మొదలగు అంశాలపై శిక్షణనిచ్చారు. క్షేత్ర స్థాయిలో వీటికి సంబంధించి హెల్త్ స్క్రీనింగ్‌లను వైద్య సిబ్బంది నిర్వహించి సంబం ధిత యాప్ లలో నమోదుచేయాలని డిఐఒ జగన్మోహన్ సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శిరీష, జోహన్, గణేష్ పట్నాయక్, సూపర్ వైజర్ జయగౌడ్, చాయమ్మ, ఆదిలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

200 సారా ప్యాకెట్లతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-పాచిపెంట: మండలం లో గల పద్మాపురం జంక్షన్ వద్ద 200 తరలిస్తుండగా పాచిపెంట గ్రామానికి చెందిన రౌతు శంకరరావు 200 సారా ప్యాకెట్లతో పట్టుపడ్డాడు. శంకర రావు ఒడిస్సా నుండి పాచి పెంట గ్రామం తరలిస్తుండగా పోలీసులు వలపన్ని పట్టుకొని యువకుడు శంకర రిమాండ్ కి తరలించినట్లు పాచిపెంట ఎస్ఐ మామిడి వెంకటరమణ తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పాచిపెంట పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు పద్మాపురం జంక్షన్ వద్ద పాచిపెంట గ్రామానికి చెందిన రౌతు శంకర్రావు అనువాని వద్ద 200 నాటుసారా ప్యాకెట్లతో పాటు ఒక బైక్ ను పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్: గిరిజనల భూమిని ఆక్ర మించిన వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం (అయార్ల) జిల్లా కార్యదర్శి పి.సంగం కోరారు. ఈ మేరకు శుక్రవారం పార్వతీపురం మండలం, పెదమరికి పంచాయితి, శివం దొరవలస, చినమరికి గ్రామాలకు చెందిన పలువురు గిరిజనులతో ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ శివన్నారాయన కు వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. పట్టణానికి చెందిన మాజీ సైనికుడు కి ప్రభుత్వం వారు నిబంధనల ప్రకారం కొంత భూమిని కేటాయించగా సదరు ఆ వ్యక్తి ఆ భూమితో పాటు మరికొంత భూమిని గతంలో ఆక్రమించుకొని గిరిజనులు వేసిన కంది మొక్కలను తన మనుషులతో పీకివేశారని, ఈ విషయాన్ని జిల్లా ఉన్నత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు తెలియజేయడం జరిగిందని గుర్తు చేశారు. అయినా నేటికీ ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. కావున తమరు స్పందించి సుమారు 34 మంది గిరిజనులు సాగుచేసుకుంటున్న భూమిని గిరిజనులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెల్లికి. చిన్నారావు, కొండ గౌరి. శశిరేఖ, నామాల. గంగ, పి. గౌరమ్మ, పి. గంగమ్మ, నీలమ్మ, రాణి ,భారతీ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లెక్కల ప్రకారం నష్టపరిహారం

విశాలాంధ్ర సాలూరు టౌన్: రైతులకు ప్రభుత్వ మార్కెట్ ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తాం అని ఆర్డిఓ హేమలత తెలిపారు.సాలూరు రెవిన్యూ పరిధిలో ఉన్న దుగ్గి సాగరం రైతులతో ఎమ్మార్వో రామస్వామి ఆధ్వర్యంలో ఆర్డీవో తాసిల్దార్ కార్యాలయం నందు సమీక్షను నిర్వహించారు.శుక్రవారం సాలూరు రెవిన్యూ పరిధిలో ఉన్న గ్రామం దుగ్గిసాగరం గ్రామం సంబంధించిన రైతులు గత 40 సంవత్సరాలుగా దుగ్గి సాగరం సర్వే నెం.264 ,265 మరియు 266సర్వే నెం లో విస్తీర్ణంగాల 14.87 సెంట్లు ప్రభుత్వ భూములలో సాగు చేస్తున్నారు. మీరు చేస్తున్న భూములు ప్రభుత్వ లెక్క లో ఉన్నాయని అన్నారు. మిడిల్ ఇన్కమ్ గ్రూప్ వేయుటకు జరుగుతుందని రైతులకు తెలియజేశారు.అలాగే సాలూరు రెవిన్యూ ప్రభుత్వ మార్కెట్ ప్రకారం ధర ఎంత ఉంటుందో అంత చెల్లించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామస్వామి, కె సంతోష్ కుమార్ ఆర్ ఐ, వీఆర్వోలు, రైతులు, పాల్గొన్నారు

భూ రీసర్వేతో రైతులకు మేలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సమగ్ర భూ రీ సర్వేతో రైతులకు మేలు జరుగుతుందని కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ వెల్లడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు పథకంపై వార్డు కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రీ సర్వేతో శాశ్వత పరిష్కారం లభించనుందని చెప్పారు. వ్యవసాయ, ఫారెస్ట్, ప్రయివేటు, ఎండోమెంట్ భూములను రీసర్వే చేస్తారని చెప్పారు. సమావేశంలో మేనేజర్ విశ్వేరరావు టిపిబిఓ జనార్ధన్, ఆర్ఐ కె త్రినాథ్, సీనియర్ అసిస్టెంట్ పాపయ్య పాల్గొన్నారు.

ఏబిసిడి సంస్థ ఆధ్వర్యంలో చిట్టెమ్మకు అంత్యక్రియలు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: పినవేమలి గ్రామంలో ఎబిసిడి సంస్థ నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమంలో గత ఏడాది కాలంగా నివసిస్తున్న చిట్టెమ్మ(74) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు అప్పల నాయుడు, పినవేమలి గ్రామస్థులు, ఆశ్రమ నివాసితుల సహాయంతో అంత్యక్రియలు నిర్వహించారు. విజయనగరం మండలం సుంకరిపేట చెందిన చిట్టెమ్మకు కొడుకు, కుమార్తె ఉండేవారు. కొడుకు, కుమార్తెకి వివాహం కొంతకాలానికి కుమారుడు మృతి చెందడంతో చిట్టెమ్మ కోడలు జొన్నవలస రాజుల సహకారంతో ఏడాదిక్రితం ఇక్కడ చేర్పించినట్లు ఏబిసిడి సంస్థ నిర్వాహకుడు అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఆరోగ్య సహాయ కారిని లక్ష్మీ, ఆశ్రమ నివాశితులు మరియు గ్రామస్థులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

జలజీవన్ మిషన్ ఎస్టిమేట్లు తయారుచేయాలి

విశాలాంధ్ర-గజపతినగరం: జలజీవన్ మిషన్ కు సంబంధించిన ఎస్టిమేట్లు వేగవంతం చేయాలని గ్రామీణ నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ డి ఈ ఎస్ కవిత ఆదేశించారు. శుక్రవారం గజపతినగరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నియోజకవర్గం పరిధిలో గల ఇంజనీరింగ్ సహాయకులకు అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజపతి నగరం సబ్ డివిజన్‌కు 90 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఇందుకు అనుగుణంగా ఎస్టిమేట్లు తయారు చేయాల న్నారు. ప్రతి ఒక్కరికి 55 లీటర్లు మంచినీరు అందించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. నిధుల కొరత లేనందున మంచినీటి సమస్య లేకుండా చేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈలు బి నాని బాబు, బిధనుంజయ, బి సునీల్‌కుమార్, బి శివబాబు తదితరులు పాల్గొన్నారు

టీ20 అంధుల ప్రపంచ క్రికెట్ కి ఎంపికైన రవికుమార్ కి ఘన సన్మానం

– క్రికెటర్ రవికుమార్ కి ఎస్.కోట దాసరి సంక్షేమ సంఘం రూ.40వేలు నగదు వితరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: భారతదేశం తరపున టీ 20 అంధుల ప్రపంచ క్రికెట్ కి ఎంపికైన విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, రాముడు వలస గ్రామానికి చెందిన యువకుడు ఆమిటి రవికుమార్ (దాసరి కులస్థుడు)ని ఎస్.కోట దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎరుకమ్మ పేరంటాలు కళ్యాణ మంటపంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. దాసరి సంక్షేమ సంఘం నిర్వహించిన ఈ సన్మాన సభలో ఉప సర్పంచ్ మోపాడ కుమార్, దాసరి సంక్షేమ సంఘం పెద్దలు డీకే నాయుడు, వసంత సత్యారావు తదితరులు మాట్లాడుతూ భారతదేశం తరపున ప్రపంచకప్ క్రికెట్ కు ఎంపికైన అంధ యువకుడు రవికుమార్ పట్టుదల పలువురికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దాసరి సంక్షేమ పెద్దలు క్రికెటర్ రవికుమారుకి రూ.40వేల నగదును వితరణగా అందించారు. అనంతరం సన్మానగ్రహీత, క్రికెటర్ రవికుమార్ మాట్లాడుతూ వస్తున్న డిసెంబర్ 6 నుంచి 17 వరకు భారత్‌లో జరగనున్న ప్రపంచ టీ20 అంధుల క్రికెట్ కప్ లో ఇండియా, నేపాల్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక జట్లు బరిలోకి దిగనున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దాసరి సంక్షేమ సంఘం సభ్యులు డి.కె.నాయుడు, మోపాడ కుమార్, వసంత సత్యరావు, మద్ది కృష్ణ, శేషు మోపాడ శ్రీను, మునగపాక శ్రీను, పిరిడి సింహాచలం, మధు, యలమంచిలి రాంబాబు, చిప్పాడ రమణ, యలమంచిలి అప్పల సత్యం పాల్గొన్నారు.

లోక్ సత్తా కృషితోనే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు విడుదల : ఆకుల దామోదర్ రావు

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్రంలో ని సుమారు మూడు వేలమంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గడచిన తొమ్మిది నెలల నుండి జీతాలు అందక విలవిల్లాడుతుంటే లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేసి విజయం సాధించారని లోక్ సత్తాపార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర్ రావు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని వైద్య విధాన్ పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు అందక పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర ఆప్కాస్ ఎండి వాసుదేవరావు, డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ వైద్య ఆరోగ్య శాఖ,తో పాటు ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి రాష్ట్ర వ్యాప్తంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యేటట్టు చేసారని, దాని ఫలితంగా డిసెంబర్ 1వ తేదీ నుండి జీతాలు అందుతాయని రాష్ట్ర ఆప్కాస్ కార్యాలయంనుండి తమకి సమాచారం అందించారని తెలిపారు, గతంలో కూడా తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి చొరవతో కరోనా సమయంలో పనిచేసిన వైద్యుల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల బకాయిలు ఇప్పించడం జరిగిందని అయన అన్నారు. ...

లైంగిక వేధింపుల నిరోధక చట్టం మహిళలకు ఓ రక్షణ కవచం

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం : పని చేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల నిరోధ చట్టం మహిళలకు రక్షణ కవచం వంటిదని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు తెలిపారు.సచివాలయాల్లోను, వాలంటీర్లలోను మహిళలే అధిక సంఖ్య లో ఉన్నారని, అక్కడ కూడా లైంగిక వేధింపుల నిరోధక కమిటిలను ఏర్పాటు చేయాలనీ అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళల లైంగిక వేధింపుల చట్టం పై భారీ ర్యాలి జరిగింది. స్థానిక ఆర్ అండ్ బి నుండి కలెక్టరేట్ వరకు జరిగిన ఈ ర్యాలి ని రాష్ట్ర ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి, నగర మేయర్ వి. విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కల్లెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉద్యోగుల్లో మహిళల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందని వారికి భద్రత కల్పించడానికి వేధింపుల నిరోధక కమిటీ లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో కూడా మహిళా భద్రత కోసం ఇంటి కమిటీలను ఏర్పా టు చేయాలన్నారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళల పరిరక్షణ కోసమే కాకుండా వారి సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేపడు తున్నారని తెలిపారు. జిల్లాలో ఉన్నతాధి కారులైన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి లు మహిళలే కావడం వలన మహిళా అధికారులకు మరింత భరోసా కలుగుతుందని అభిప్రాయం వ్యక్తంచేసారు. జిల్లా పరిషత్ ద్వారా మహిళలకు అన్ని రకాల సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ మహి ళలు పని చేసే చోటా వారి సామర్ధ్యాన్ని పెంచుకోవడం ద్వారా పని పైన మాత్రమే దృష్టి పెట్టేవారికి వేధింపులు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అదే విధంగా మగ పిల్లలకు కూడా అమ్మాయిల పట్ల గౌరవ భావం తో ఉండాలని, లేదంటే వారి కెరీర్ కి నష్టం జరుగుతుందని అవగాహన కలిగించాలన్నారు. సఖి బృందాల్లో ఆడపిల్లలతో చర్చించడం ద్వారా వారిలోని కొన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సి.డబ్ల్యు.సి కమిటి చైర్పర్సన్ హిమ బిందు మాట్లాడుతూ హింస అంటే కొట్టడం తిట్టడమే కాదని, బాలల హక్కులను పొందక పోవడం కూడా హింస కిందకే వస్తుందని తెలిపారు. బడికి వెళ్ళవలసిన వయసు లో వివాహం చేయడం తగదని, బాల్య వివాహాలను నిరోధించాలన్నారు. ముఖ్యంగా తల్లి దండ్రులు లేని పిల్లలను, ఒంటరి పేరెంట్ పిల్లలను వారు సేఫ్ గా ఉన్నదీ లేనిదీ కనిపెడుతూ ఉండాలని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రమణ కుమారి మాట్లాడుతూ పని చేసే చోట మహిళలకు ఇబ్బందులుంటే బహిరంగంగా తెలియజేయాలని, మనసులోనే పెట్టుకొని మదన పడకూడదని అన్నారు. జిల్లా మహిళా అభివృద్ధి అధికారి శాంత కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 10 వరకు ఈ అవగాహనా సదస్సులు అన్ని శాఖల సమన్వయం తో జిల్లా అంతటా, , విద్యా సంస్థల్లో, కళాశాలల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం లో మున్సిపల్ కమీషనర్ శ్రీ రాములు నాయుడు, డి.ఆర్.డి.ఎ, మెప్మ పి.డిలు కళ్యాణ చక్రవర్తి, సుధాకర్, వైద్యాధికారులు . సి.డి.పి ఓ లు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకూ అమలులో మండలం రికార్డు

వైసీపీ నేతల మధ్య సమన్వయమే కారణం..!

విశాలాంధ్ర-జామి: రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం అమలులో జామి మండలానికి అరుదైన రికార్డు సొంతం కానుంది. మండలంలో మొత్తం 20 సచివాయాలు ఉండగా వాటిలో ఇప్పటి వరకు 17 వరకు సచివాలయాల పరిదిలోని గ్రామాలలో ఈకార్యక్రమం పూర్తి అయింది. అయితే ఈమండలానికి ఇద్దరు ఎమ్మెల్యే ఉండడం విశేషంగా చెప్పుకోవాలి. ఒకవైపు ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సుడిగాలి పర్యటన చేస్తుండగా, మరోవైపు గజపతిపగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్శయ్య సైతం పర్యటనను వేగవంతం చేసారు. స్థానిక మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్ సారధ్యంలో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, నేతలు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని నడిపించారు. దీంతో కొద్ది రోజుల్లోనే గడపగడపకూ కార్యక్రమం పూర్తి అయింది. మరో 3 సచివాలయాలను కొద్ది రోజులలో పూర్తి చేసి సంక్రాంతికి ముందుగా మండలానికి రికార్డును సాదిస్తారని స్థానిక నేతలు అంటున్నారు. ఇక అన్ని ప్రాంతాలలో ఎమ్మెల్యేల పర్యటనలో ప్రజలు బ్రహ్మారధం పడుతుండడంతో ఎమ్మెల్యేలు, నేతలలో ఆనందోత్సావాలు వెల్లివిరుస్తున్నాయి.

మహిళలపై హింస నిర్మూలనకై అంతర్జాతీయ దినోత్సవం

ఎంవీజీఆర్ కళాశాలలో సదస్సు

అసోసియేట్ ప్రొఫెసర్ సీ.పీ నందినిని అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

విశాలాంధ్ర-డెంకాడ : ఎం.వి.జి.ఆర్-డబ్ల్యుఇసి యూనిట్ నవంబర్ 25ని "మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం"గా పాటించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ సీ.పీ నందిని రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. ప్రొఫెసర్ నందిని మహిళల భద్రత గురించి మరియు భారత రాజ్యాంగం వారికి కొన్ని కథనాలను ఎలా అందించింది అనే అంశంపై విస్తృతంగా ప్రసంగించారు. ఆ రాజ్యాంగ ఆర్టికల్స్ గురించి మాట్లాడుతూ, ఆమె ఆర్టికల్ 14 నుండి 15 వరకు, ఆర్టికల్ 21 ప్రకారం గౌరవంగా జీవించే హక్కు వంటి కొన్ని ఆర్టికల్‌లను హైలైట్ చేసారు. మరియు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం, ఏదైనా వృత్తిని అభ్యసించే లేదా కొనసాగించే హక్కు వృత్తి, వాణిజ్యం లేదా వ్యాపారం, ఇది అన్ని రకాల హింస మరియు వేధింపులు లేని సురక్షితమైన మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని కలిగి ఉండే హక్కును తెలియజేస్తుందని వివరంగా చెప్పారు. లైంగిక హింస మరియు వేధింపులు, అత్యాచారం, బలవంతపు లైంగిక చర్యలు, అవాంఛిత లైంగిక అభివృద్ధులు, వెంబడించడం మరియు స్త్రీ జననేంద్రియ వికృతీకరణపై సమాజంలో జరుగుతున్న సంఘటనలు మరియు సంఘటనలను ఆమె మరింత వివరంగా వివరించారు. ఈ సెషన్ విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఆచరణాత్మక ఉదాహరణలతో సంఘటనలు, చర్యలు మరియు పరిష్కారాలను తెలుసుకోవడానికి అవగాహన కల్పించింది.ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎల్.రాజు మాట్లాడుతూ బాలబాలికలకు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని మరియు వ్యక్తితో పాటు సమాజాభివృద్ధికి చాలా జాగ్రత్తగా అనుసరించాలని ప్రోత్సహించారు. డీన్ ఆఫ్ స్టూడెంట్, ఎస్ మోహన్ కుమార్ వివాహ వ్యవస్థ సమస్యలపై ప్రసంగించారు మరియు చట్టాలు మరియు సామాజిక నిబంధనలపై అవగాహన అవసరమని సూచించారు. మంచి సంరక్షణ కోసం ఆరోగ్యకరమైన సంబంధాలతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని ఆయన మరింత నొక్కి చెప్పారు. డబ్ల్యుఇసి కన్వీనర్ డా. సారా కమలా కుమారి, క్యాంపస్‌లోని సెల్ యొక్క చొరవలను వివరంగా వివరించారు మరియు తెలియజేయవలసిన అవసరం మరియు అందుబాటులో ఉన్న చర్యల గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. కెవిఎల్ రాజు, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎస్. మోహన్‌కుమార్, మహిళా సాధికారత సెల్ సభ్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి దేవి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి దేవి, జీసీసీ చైర్ పర్సన్ డాక్టర్ శోభస్వాతి రాణి శుక్రవారం కలిశారు. డిసెంబర్ 2న విజయనగరంలో జరిగే తన కుమారుడు శోభ అన్వేష్‌కుమార్ వివాహానికి హాజరుకావాలని సీఎంకి వివాహ ఆహ్వానపత్రికను అందజేశారు. అలాగే జీసీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న తేనె, ఇతర ఉత్పత్తులను సీఎం పరిశీలించారు.

అభ్యసన స్థాయిలపై ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో శుక్రవారం పెరుమలి ఏపీ మోడల్ స్కూల్ యందు "అభ్యసన స్థాయిల అభివృద్ధి "బి పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాం, తెర్లాం మండలాలకు చెందిన 6,7,8 తరగతుల కు, గణితం, సాంఘిక శాస్త్రం బోధించే ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సాంఘిక శాస్త్రం, గణితం భోధనలో అనుసరించ వలసిన వ్యూహాలు, పద్ధతులు గూర్చి అవగాహన కల్పించారు. అభ్యసన స్థాయిలను ఎలా పెంపొందించాలి అనే అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య పర్యవేక్షకులుగా మండల విద్యా శాఖ అధికారి జే తిర్నాధ్ మరియు స్థానిక హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.శ్రీదేవి విచ్చేసి ఉపాధ్యాయులకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమ ప్రాధాన్యతను గూర్చి వివరించారు. కార్యక్రమం నకు కోర్సు డైరెక్టర్ గా ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి లక్ష్మి, శిక్షకులుగా రామకృష్ణ, సత్యనారాయణ వ్యవహరించారు. అదే విధంగా రేపు జరిగే శిక్షణా కార్యక్రమంలో తెలుగు, ఆంగ్లం, సైన్స్ బోధించే ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనాలని కోర్సు డైరెక్టర్ తెలియ జేశారు.

దారపర్తి పంచాయతీ గిరిజనులకు ఇచ్చిన బీటీ రోడ్డు హామీ నెరవేరుస్తున్నాం...

రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్సీతో కలిసి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : దారపర్తి గిరిశిఖర పంచాయతీ శివారు పల్లపుదుంగాడ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం జరిపిస్తామని గిరిజనులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలియజేసారు. పి.ఎం. జి.ఎస్.వై పథకం క్రింద రూ.4 కోట్ల 89 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే బీటీ రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుతో కలిసి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి నిర్మాణంపై గతంలో చాలా మంది హామీలు ఇచ్చారు కానీ హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యేగా నాకు చాలా ఆనందంగా వుందన్నారు. ఈ రహదారి నిర్మాణం వలన దాదాపు 650 మంది గిరిజనుల ఏళ్ల సంవత్సరాల నిరీక్షణకు తెరపడినట్లయిందని అన్నారు. గిరిజన రోగులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, అనారోగ్యంతో ఉన్న చిన్నపిల్లలు, వృద్ధులకు డోలీ కష్టాలు తీరి సకాలంలో దగ్గరలోని ఆసుపత్రులకు చేరి ప్రాణాలు కాపాడు కోగలుగుతారని స్పష్టం చేశారు. అంతే గాకుండా ఇంతవరకు రహదారి సౌకర్యంలేక బయటి ప్రపంచముతో సంబంధములేకుండా రెండు గిరిశిఖర గ్రామాలైన రాయపాలెం, పల్లపుదుంగాడ గ్రామాలలో నివసిస్తున్న దాదాపు 420 మంది గిరిజనులకు నేరుగా, పొర్లు, దారపర్తి గ్రామాలలో నివసిస్తున్న దాదాపు 250 మంది గిరిజనులకు పరోక్షంగా లబ్ది చేకూరుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం చేపట్టడం వలన ఈ నాలుగు గిరిశిఖర గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు అందరిలాగానే విద్య, వైద్యం, వ్యవసాయ కూలీలకు ఉపాధి సౌకర్యాలు అందుతాయని వెల్లడించారు. గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగవడమే గాకుండా మండల కేంద్రానికి, జిల్లా కేంద్రాలకు వెళ్ళగలిగే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ దారపర్తి పంచాయతీకి రహదారి నిర్మాణం జరగడం వలన గిరిజనుల కష్టాలు తొలగిపోతాయని, డోలీ బాధలు తీరుతాయని, గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆకాంక్షించారు. బీటీ రహదారి ఏర్పాటు వలన 650 మంది గిరిజన ప్రజలకు మేలు కలుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ఎమ్.వెంకటలక్ష్మి , వైస్ ఎం.పి.పిలు ఇందుకూరి సుధారాజు పినిశెట్టి వెంకటరమణ, దారపర్తి సర్పంచ్ సన్యాసిరావు, పోతనాపల్లి కె.వెంకటరావు, రెహమాన్, మూలబొడ్డవర సర్పంచ్ దేవాపురపు మీనా, ఎం.పి.టి.సి లగుడు లక్ష్మి, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, బొడ్డవర వైస్ సర్పంచ్ అప్పారావు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ వైస్ సర్పంచ్ శ్రీరాములు, దారపర్తి వైస్ సర్పంచ్ రాజేశ్వరి, కిల్తంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, పెదఖండేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణ, ముషిడిపల్లి మాజీ సర్పంచులు సన్యాసిరావు, సత్యారావు, కృష్ణమహంతిపురం పి.ఏ.సి.ఎస్ పర్సన్ ఇంఛార్జి ఇందుకూరి రామరాజు, నాయకులు బి.మురళీరాజు, కోటి, పార్వతీ, ఉల్లి శంకర్, సన్యాసిదేముడు, శంకర్, ఈశ్వరరావు, డి.శంకర్, గిరిజన నాయకులు కేతా వీరన్న, ఎమ్పీడిఓ శేషుబాబు, ఎమ్మార్వో డి.శ్రీనివాసరావు, పంచాయితీ రాజ్ ఇంజనీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, నాయకులు, నాలుగు పంచాయితీల గిరిజనులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : జేసి

విశాలాంధ్ర-బొబ్బిలి: సమాజంలో రోజురోజుకు మహిళలు, బాలికలపై జరుగుతున్న హింస ను అంతంచేయడానికి సమాజం లో ప్రతి ఒక్కరు కృషిచేయాలని నారాయనప్పవలస పాఠశాల హెచ్ఎం జెసి రాజు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినం సందర్భంగా గ్రామంలో ప్రధానోపాధ్యాయులు జెసి రాజు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యా యులు బాలికలకు ర్యాలీలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భం గా జె సి రాజు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షల దగ్గర నుంచి భ్రూణహత్యాలు, బాల్యవివాహాలు, వరకట్న వేధింపుల గృహహింస ఆఫీసుల్లో ఉన్నతపదవుల్లో ఇలా వివిద రూపాల్లో స్త్రీలపై హింస జరుగుతుందన్నారు. స్త్రీలపై జరుగుతున్న దారుణాలకు వయసుతోను వావివరసలతోను సంభందం లేకుండా, ఇంటా బయట అనే తేడా లేకుండా జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఈ హింస ఒక సామాజిక సమస్యగా మారిపోయిందన్నారు. ప్రభుత్వాలు పౌర సమాజం బాధ్యతతో, సామాజిక స్పృహతో హింసను అంతం చేసేలా భాద్యత తో కూడిన కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రామచంద్రరావు లు పాల్గొన్నారు.

నేడు బానాదిలో గౌరీ పరమేశ్వరులు నిమజ్జనం

మండల పార్టీ అధ్యక్షుడు గొంప వేంకటరావు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బానాది గ్రామంలో శనివారం సాయంత్రం శ్రీ గౌరీపరమేశ్వరుల నిమజ్జనం అంగరంగ వైభవంగా జరపబడునని మండల పార్టీ అధ్యక్షుడు గొంప వేంకటరావు తేలిపారు. ఈ కార్యక్రమానికి శృంగవరపుకోట మాజీ ఏమ్మెల్యె కోళ్ళ లలిత కుమారీ రాష్ట్ర కార్యదర్శి కే.బి.రామ్ ప్రసాదులతో పాటుగా మాజీ ఏమ్.పి.పి దాసరి లక్ష్మి,నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, మండల ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి,జనపరెడ్డి ,ఈశ్వరరావు,గొర్లి నాగరాజు,జాగరపు పెద రామునాయుడులతో పాటు మండలంలోని అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు హాజరవుతారన్నరు.అలాగే రాత్రి 9గంటల నుండి మేక్సీ ఈవెంట్ జబ్బర్దస్థ్ రమేష్, జాన్సీ,సంతోష్ లచే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ లతోపాటు రేలా రే రేలా,బాలనాగమ్మ అను బుర్రకథలు అనే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఉపాధి పనులను తనిఖీ చేసిన డుమా పీడీ

విశాలాంధ్ర-జామి: మండలం లోని కుమరాం గ్రామంలో జరుగు తున్న ఉపాధి హామీ పనులను డుమాపిడి ఉమామహేశ్వరి శుక్రవారం అకస్మికంగా పరిశీలన చేసారు. గ్రామంలోని టెక్కలి వాని చెరువులో పనులు జరుగుతున్నట్లుగా తెలుసుకుని అక్కడకు నేరుగా వెళ్లారు. ఈసమయంలో 18మంది వేతనదారులు ఉపాధి పనులుల చేస్తున్నారు. వారితో మాట్లాడి పనులు జరుగుతున్న తీరును తెలుసు కున్నారు. అనంతరం ఎపిఓ కె.శేఖర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎం. వినోద్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో మాట్లాడారు. కూలీ లకు రోజువారీ వేతనం రూ.257లు వచ్చేలా పనులను అప్పగిం చాలని సూచించారు. నిభందనలమేరకు కొలతలను సరిచూసుకోవాలని సూచించారు.

ఆర్టీసీ ఆదాయ వృద్ధికి నిబద్ధతతో పనిచేయండి

ఎస్.కోట డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసిన జోన్-1 చీఫ్ మేనేజర్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆర్టీసీ ఆదాయ వృద్ధికి అధికారులు, ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని విజయనగరం జోన్-1 చీఫ్ మేనేజర్ వెంకటరావు సూచించారు. ఎస్.కోట ఆర్టీసీ డిపో, కాంప్లెక్స్ ను ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. డిపోలోని అన్ని సెక్షన్లు పరిశీలించి సంబంధిత రికార్డులు తనిఖీ చేశారు. కాంప్లెక్స్, పార్సెల్ కౌంటర్, దుకాణాలు తనిఖీ చేసి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా జోన్ చీఫ్ మేనేజరుని కలిశారు. చీఫ్ మేనేజర్ వెంట డిపో మేనేజర్ కె.రమేష్, సూపర్వైజర్లు ఉన్నారు.

వ్యాపారులకు ఆర్థిక సాయం అందించాలి

విశాలాంధ్ర -గజపతినగరం: చిరు వ్యాపారులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవిడ్ అనంతరం అప్పులతో వ్యాపారులు చేసి తేరుకుంటున్న సమయంలో రహదారి విస్తరణ పనులు చేపట్టారని అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అడ్డు రాదని అయితే సంక్రాంతి ముందు ఈ కార్యక్రమం చేపట్టడం దారుణమని అన్నారు ప్రతి వ్యాపారికి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి వారిని ఆదుకోవాలని కోరారు ఈ సమావేశంలో పార్టీ నాయకులు లంక చిన్నమనాయుడు, లంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుని కలిసిన మాజీ ఎమ్మెల్యే

పార్టీ జాతీయ నేతను కలిసిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-వేపాడ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని శృంగ వరపుకోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాదులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితి పైన అలాగే పలు అంశాలపై అధ్యక్షుడితో చర్చించినట్లు తెలిపారు.

మొయిదలో 5వేల మందికి అన్నదానం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలం మొయిదలో గురువారం పోలిపాడ్యమి పర్వదినాన్ని పురస్కరించుకుని 5వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. కార్తీక మాసం నెలరోజులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వ హించిన భక్తులు నేడు పోలి పాడ్యమి సందర్భంగా భోజ నాలు పెట్టడం ఆనవాయితీ వస్తోందన్నారు. కార్యక్రమం లో సర్పంచి అట్టాడ కృష్ణ, ఎంపీటీసి సభ్యులు పెనుమత్స సంతోష్ బాబు, అట్టాడ కనకారావు పాల్గొన్నారు.

ఉద్యోగుల నుంచి నెలనెలా టీడిఎస్ వసూలు చేయాలి

– ప్రభుత్వానికి నిర్ణీత గడువులోగా చెల్లించాలి
– ఇన్‌కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ శంకర్ పాండే
– టిడిస్ వసూలుపై డిడిఓలకు అవగాహనా సదస్సు

మాట్లాడుతున్న ఇన్‌కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ శంకర్ పాండే

విశాలాంధ్ర-విజయనగరం: ఉద్యోగుల నుంచి నెలనెలా టిడిఎస్ వసూలు చేయడమే కాకుండా, దానిని నిర్ణీత గడువులోగా కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాలని, ఆదాయపుపన్ను శాఖ జాయింట్ కమిషనర్ శంకర్ పాండే కోరారు. టిడిఎస్ వసూలు చేసి చెల్లించడం, డిడిఓల కీలకమైన బాధ్యతల్లో ఒకటని ఆయన స్పష్టం చేశారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వ విభాగాల డ్రాయింగ్ అధికారులకు, టిడిఎస్‌పై అవగాహన మరియు చేరువ చేసే కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కమిషనర్ పాండే మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆదాయ వనరుల్లో టిడిఎస్ ముఖ్య భాగమని అన్నారు. ఆదాయం లేనిదే ప్రభుత్వ మనుగడ కష్టసాధ్యమని పేర్కొన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు పన్నులు వసూలు చాలా ముఖ్యమని అన్నారు. పన్ను చెల్లించేవారితో పాటు, పన్నును వసూలు చేసే వారిది కూడా ఎంతో కీలక పాత్ర అని స్పష్టం చేశారు. డిడిఓలందరూ టిడిఎస్ వసూళ్లపై దృష్టి సారించాలని ఆయన కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు మాట్లాడుతూ, డిడిఓలంతా టిడిఎస్ సంపూర్ణ అవగాహన కల్పించుకోవాలని కోరారు. ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు ఎదరవ్వకుండా, వారి జీతాలనుంచి టిడిస్ వసూలు చేసి, సకాలంలో ప్రభుత్వానికి చెల్లించాలని సూచించారు. విశాఖపట్నం ఇన్‌కమ్ టేక్స్ జ్యురిస్‌డిక్షన్ ఆఫీసర్ ఎస్.రేణుకాదేవి, ఇన్‌స్పెక్టర్ ఇంతియాజ్ మాట్లాడుతూ, టిడిఎస్ వసూళ్ళ, ప్రభుత్వానికి చెల్లించే విధానం, వివిధ రకాల ప్రభుత్వ నిబంధనలు, సెక్షన్లును, టిడిఎస్ వసూలు చేయాల్సిన ఆదాయ వివరాలను, రిటర్న్ ఫైల్ చేసే విధానాలను, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతీనెలా ఉద్యోగుల జీతాలనుంచి టిడిఎస్ వసూలు చేసి, దానిని ప్రభుత్వానికి చెల్లించాలని చెప్పారు. నెలనెలా జీతాలనుంచి టిడిఎస్ కోత పెట్టడం ద్వారా, ఉద్యోగులకు ఒకేసారి చెల్లించాల్సిన ఇబ్బంది తప్పుతుందని అన్నారు. ఈ ప్రక్రియను నాలుగు అంచెలుగా చేయాలని సూచించారు. ముందుగా ఉద్యోగుల జీతాలనుంచి టిడిఎస్ మొత్తాన్ని వసూలు చేయడం, దానిని సకాలంలో ప్రభుత్వానికి జమ చేసే పద్ధతి, ఫారమ్ 24 క్యు, ఫారమ్ 26 క్యు ద్వారా మూడు నెలలకోసారి తెలియజేయడం, ఆఖరిగా ఫారమ్ 16 ద్వారా, టిడిఎస్ చెల్లించిందీ ఉద్యోగికి వివరాలను అందజేయడం తదితర నాలుగు అంచెలను సజావుగా పూర్తి చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఉద్యోగి తమ నెల జీతంలో టిడిఎస్ చెల్లించకపోతే, మరుసటి నెలలో ఒక శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఉద్యోగి జీతం నుంచి టిడిఎస్ వసూలు చేసినప్పటికీ, దానిని సకాలంలో ప్రభుత్వానికి చెల్లించని డిడిఓలు, 1.5శాతం వడ్డీతో ఆ మొత్తాన్నిప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వసూలు చేసిన టిడిఎస్‌ను సెక్షన్ 203 ఎ ప్రకారం టేన్ నంబర్ ద్వారా చెల్లించాల్సి ఉంటుందని సూచించారు. నెలవారీ సమాన వాయిదాలతో టిడిఎస్ మదింపు చేసే పద్ధతిని, హెచ్ఆర్ఏ, ఇతర ఆదాయపు పన్ను రాయితీలను, వివరించారు.

వైద్యకళాశాల ఏర్పాటుకు జీఓ జారీ : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర, బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో నూతనవైద్య కళాశాల ఏర్పాటుకు 600 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తూ జీవో ఏం.ఎస్ నంబర్ 301 ద్వారా పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే జోగారావు తెలిపారు.పార్వతీపురంలో 600 కోట్ల రూపాయల నిధులతో వైద్య కళాశాల, భోధనఆసుపత్రి, క్వార్టర్స్, అనుబంధ భవనాలు, నర్సింగ్ కాలేజీ మరియు హాస్టల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్వతీపురం ప్రాంత ప్రజలకు గతంలో ఇచ్చినమాట ప్రకారం నూతన జిల్లాను ఏర్పాటు చేయడమే కాకుండా ఈప్రాంత ప్రజల ప్రజారోగ్య పరిరక్షణకై ప్రాంతీయ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అధునీకరిస్తూ అప్పట్లో సుమారుగా 50 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడమే కాకుండా ఈజిల్లా ప్రజల చిరకాలకోరిక అయిన వైద్యకళాశాల

ఏర్పాటుకు పూర్తి హామీ ఇవ్వడమే కాకుండా ఈరోజే పరిపాలనా అనుమతులు కూడా జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రజాసంకల్ప పాదయాత్రచేసిన సమయంలో మనప్రాంతానికి వచ్చినప్పుడు ఇక్కడ ప్రజలకు మంచి వైద్యం అందక దూర ప్రాంతాలకు ప్రయాణం చేయవలసి వస్తుందన్న విషయం తెలుసుకుని మనదగ్గరే అన్ని వైద్య సదుపాయాలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చడం ఏంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 600 కోట్ల రూపాయల నిధులతో వైద్య కళాశాల, భోధన ఆసుపత్రి, క్వార్టర్స్, అనుబంధ భవనాలు, నర్సింగ్ కాలేజీ మరియు హాస్టల్ నిర్మాణం వంటివి చేపట్టడం జరుగుతుంది అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారు తెలిపారు. పార్వతిపురం మన్యం జిల్లా ప్రాంతానికి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు చేసిన మేలు ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువలేరని జీవితకాలం మేమంతా ఆయనకు రుణపడి ఉంటామని తమప్రాంతప్రజల తరుపున ఎమ్మెల్యే జోగారావు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కలనహకారం చేసేందుకు ఈప్రాంతప్రజల ఆశ నెరవేర్చేందుకు కృషిచేసిన జిల్లా మంత్రులకు, అధికారులకుకూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆయనతో పాటు జిల్లా ఆస్పత్రి కో ఆర్డినేటర్ డాక్టర్ వాగ్దేవి, ఎన్ జీ ఓ జిల్లా అద్యక్షుడు కిషోర్ పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను దైవంతో సమానంగా భావించాలి

విశాలాంధ్ర - విజయనగరం : విభిన్న ప్రతిభావంతులను దైవంతో సమానంగా చూడాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. వారిలో అతీతమైన శక్తులు నిగూఢమై ఉంటాయని, వారు నిత్య విజేతలని పేర్కొన్నారు. సకలాంగులతో సమానంగా అన్ని చోట్లా పోటీపడుతున్నారని, విజేతలుగా రాణిస్తున్నారని కితాబిచ్చారు. డిసెంబర్ 3, ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజీవ్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ ఛైర్మన్ జెండా ఊపి, డిక్లరేషన్ చదివి పోటీలను ప్రారంభించారు. ఈ క్రమంలో ముందుగా జాతీయ పతాకాన్ని జడ్పీ ఛైర్మన్, క్రీడా పతాకాన్ని జేసీ ఆవిష్కరించారు.

అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా వారి నుంచి అతిథులందరూ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టుకతో వచ్చిన లోపం శాపం కాదని, అధైర్య పడకుండా జీవితంలో ముందుకు సాగాలని విభిన్న ప్రతిభావంతులకు ధైర్యం చెప్పారు. ఏ సమయంలో అయినా.. ఎలాంటి పరిస్థితిలో అయినా మీకు అండగా నిలుస్తానని ఈ సందర్భంగా విద్యార్థులను, నిర్వాహకులను ఉద్దేశించి జడ్పీ ఛైర్మన్ అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీకి సూచించారు. వివిధ రకాల శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్న సంస్థల ప్రతినిధులకు అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఆర్థికపరంగా గానీ, ఇతర అవసరాల పరంగా గానీ తన పూర్తి సహాయ, సహకారాలు ఉంటాయని ఛైర్మన్ హామీ ఇచ్చారు. ఇలాంటి క్రీడా పోటీలను మరిన్ని నిర్వహించాలని, వారిలో మరింత పోటీతత్వాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. వికలాంగులను, సకలాంగులతో సమానంగా చూడాలని హితవు పలికారు. ంగా క్రీడలో పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసరావు

కుమరామ్‌లో భారీ చోరీ

40 తులాల బంగారం, 50 తులాల వెండి ఆభరణాలు అపహరణ

విశాలాంధ్ర - జామి : మండలంలోని కుమరామ్ గ్రామంలోని కళ్యాణ్ నగర్‌లో ఓ ఇంట్లో దొంగలు భారీ చోరీకి పాల్పడ్డారు. కుమరం జంక్షన్లో ఆర్ఎంపి వైద్యునిగా పనిచేస్తున్న ప్రసాద్ రావు తన కుమార్తెను బిలాస్పూర్ వద్ద అత్తవారింటికి తీసుకువెళ్లారు. కుటుంబమంతా వెళ్లడంతో ఇంటికి తాళం వేసి వెళ్లారు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో మొక్కలకు నీళ్లు వేసేందుకు స్థానిక మహిళ అక్కడికి వెళ్ళగా తలుపు తాళం వగలగొట్టి ఉండడం గమనించింది. అలాగే ఇంట్లో బీరువాలు కూడా తెరిచి ఉన్నట్లు గుర్తించి వెంటనే స్థానికులకు సమాచారం అందించింది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు జామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వీరబాబు సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే విజయనగరం నుంచి క్లూస్ టీం ను రప్పించి వేలిముద్రలను, ఇతర ఆధారాలను సేకరించారు. బాధితులైన ప్రసాదరావుకు ఫోన్లో సమాచారం అందించగా ఇంట్లో 40 తులాల బంగారం ,50 తులాల వరకు వెండి, నగదు కూడా ఉన్నట్లుగా ఆయన చెప్పి బోరుమన్నారు. బాధితులు వచ్చిన తర్వాత మిగతా విషయాలపై దర్యాప్తు నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.

జవాబుదారితనం, అవినీతి లేని సంక్షేమ పాలన

ఎమ్మెల్యే కళావతి, ఎంపీ గొడ్డేటి మాధవి.

విశాలాంధ్ర - భామిని : జగనన్న పాలనలో జవాబుదారితనం, అవినీతి లేని సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి చేసి చూపి స్తున్నారని, ప్రజలు కూడా గమనించారని శాసన సభ్యురాలు విశ్వాసరాయి. కళావతి, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి. మాధవిలు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలం, నులకజోడు గ్రామ సచివాలయం పరిధిలో బిల్లుమడ గ్రామాలలో సర్పంచ్‌లు కొత్తూరు ప్రసాద్, సిగడాన రాజేశ్వరి అధ్వరంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నులక జోడు, బిల్లుమడ గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు కోసం ఏ ఒక్కరి వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, గ్రామ వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మీ గడపకే ప్రభుత్వం ఇచ్చిలబ్ధి చేకూరుస్తుందని. ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.గత పాలనకు ఈ ప్రభుత్వ పనితనానికి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిల్లుమడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే, ఎం.పి సందర్శించారు. ఈ కార్యక్రమంలో భామిని మండలం పార్టీ మండల కన్వీనర్ తోట సింహాచలం, ఎం.పి.పి తోట శాంతి కుమారి, వైస్ ఎం.పి.పి బొనగడ్డి ధర్మారావు ఎం.పీ.టి.సి బూస బాలకృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హిమారిక మోహన్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ పిరపాక శ్రీనివాసరావు, పాశీర్ల రామారావు, మజ్జి జగదీష్, బూస సంతోష్ కుమార్, శ్రావణ్ కుమార్ నులకజోడు గ్రామ సచివాలయ సిబ్బంది, బిల్లుమడ గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తు కోసమే ముఖ్యమంత్రి తపన

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర - విజయనగరం : రాష్ట్రంలో పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తపన అని ఈ లక్ష్యంతోనే విద్యాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. హైదరాబాద్ కు చెందిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్(బి.డి.ఎల్) కార్పొరేట్ సామాజిక బాధ్యత(సి.ఎస్.ఆర్.) నిధులు రూ.1.50 కోట్లతో నగరంలోని సుంకరవీధిలో నిర్మించిన కళాశాల బాలికల వసతిగృహం నూతన భవనాన్ని ఉపసభాపతి శుక్రవారం ప్రారంభించారు. సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ వసతిగృహాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉప సభాపతి మాట్లాడుతూ పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తున్నారని, వారి ఆశలను ఆకాంక్షలను నెరవేర్చే విధంగా విద్యార్థినులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకొనే ప్రయత్నం చేయాలని కోరారు. విద్యార్థులు ప్రయోజకులుగా రూపొందితే జిల్లా అభివృద్ధి కూడా సాధ్యమవుతుందన్నారు. వసతిగృహ భవనాలు నిర్మించిన బి.డి.ఎల్. సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య పట్ల ముఖ్యమంత్రి శ్రీ జగన్, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, ఈ కారణంతోనే విద్యాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. కళాశాల విద్యార్థినులకు వసతి కల్పించేందుకు ముందుకు వచ్చిన బి.డి.ఎల్.సంస్థను అభినందించారు. జిల్లాలో విద్యా సంబంధ వసతుల కల్పన కోసం తమ సంస్థ ద్వారా చేతనైనంత మేరకు సహాయం చేస్తామని భారత్ డైనమిక్స్ సంస్థ డైరక్టర్(ఫైనాన్స్) ఎన్.శ్రీనివాసులు చెప్పారు. విద్యార్థుల్లోని లోపాలను తెలుసుకొని వాటిని అధిగమించేలా వారిని ప్రోత్సహించాల్సి వుందన్నారు. శాసనమండలి సభ్యులు పెనుమత్స సురేష్‌బాబు, సాంఘిక సంక్షేమశాఖ డి.డి. సుధాకర్, సహాయ సంక్షేమ అదికారి రామానందం, వార్డు కార్పొరేటర్ జకీర్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనే ధ్యేయంగా ప్రణాళికలుండాలి

విశాలాంధ్ర - విజయనగరం : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్థానిక ప్రభుత్వాలు ప్రణాళికలు తయారు చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పరిషత్ స్థాయి ప్రణాళికా తయారీపై పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన శిక్షణా కార్యక్రమానుద్దేశించి ఆయన మాట్లాడారు. పేదరిక నిర్మూలన, మానవ వనరుల అభివృద్ధి, సామాజికాభివృద్ధి, పౌరసేవలు, సుసరిపాలన ముఖ్యవుద్దేశాలుగా ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. ప్రణాళికా ప్రచారం 2022లో భాగంగా 2023 జనవరి 31లోగా గ్రామ పంచాయతీచ మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థాయిల్లో ప్రణాళికలు తయారు చేసుకోలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇవో డాక్టర్ అశోక్ కుమార్, డిప్యూటీ సిఇవో రాజ్‌కుమార్, డిపివో నిర్మలాదేవి పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ రాక

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి శనివారం జిల్లాకు వస్తున్నారని జిల్లా వ్యవసాయాధికారి కె.రాబర్ట్ పాల్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 26వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు పార్వతీపురం చేరుకుంటారని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రతినిధులతో జరిగే సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఉద్యాన కళాశాలను సందర్శిస్తారని అనంతరం బయలుదేరి విశాఖపట్నం వెళతారని చెప్పారు.

బక్కుపేటలో ఆక్రమణలు తొలగించాలి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని బక్కుపేట గ్రామంలో ఊరికి ఎంట్రెన్సులోని సీతానగరం కాలువ గట్టుపై ఉన్న చర్చి వద్ద ఆక్రమణలను తొలగించాలని గ్రామస్తులు తహాశీల్దార్ ఎన్వీ రమణ, ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డిలకు వినతి పత్రాలు అందజేశారు. ఇక్కడ హ్యాండ్ బోర్ ఉండగా దాన్నితీసివేసి స్వంతగా మోటారు బిగించి స్వంతంకు వాడి గ్రామస్తులకు నీరు లేకుండా చేస్తూ, చర్చి చుట్టుప్రక్కల స్థలాన్ని ఆక్రమణ చేసారని పిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు కొల్లి తిరుపతిరావు, బక్కు సూర్యనారాయణ, తేలు అప్పారావు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షిత్ రాజును అభినందించిన మాజీ ఎమ్మెల్యే జయమణి

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యం జిల్లా వైసీపీ నూతన అధ్యక్షులుగా ముఖ్యమంత్రి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన శత్రుచర్ల పరీక్షిత్ రాజును మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ సవరపు జయమని, రామారావు మాస్టారులు కలసి అభినందనలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి అంతా కలిసికట్టుగా ఉండి పనిచేద్దామని అన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని ఆర్ వెంకమ్మపేటగ్రామపంచాయతీలో శనివారంనాడు గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే అలజింగి జోగారావు ఆద్వర్యంలో జరుగుతుందని వైఎస్సార్సీపీ మండలపార్టీ అధ్యక్షుడు బొంగుచిట్టిరాజు తెలిపారు. ఈ సచివాలయంలో నాలుగో రోజు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇంతవరకు ఎమ్మెల్యే జోగారావు ఆద్వర్యంలో 130 రోజులు నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారని చెప్పారు.ప్రతీగడపకువెళ్లి క్షేమ సమాచారాలు తెలుసుకొని వారి సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారం చేయడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమస్య చెప్పి నపుడు అక్కడే ఎక్కువసమయం గడిపి అయన ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారి సమస్యలు పరిష్కారానికి చేస్తున్న కృషి గొప్పదని చెప్పారు.నేడు జరిగే కార్యక్రమానికి అన్నిగ్రామాల ప్రజా ప్రతినిధులు వైఎస్సార్సీపీ నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు కృష్ణ సంస్మరణ సభ

విశాలాంధ్ర - పాలకొండ : సూపర్‌స్టార్ నట శేఖర్ ఘట్టమనేని కృష్ణ సంస్మరణ సభ శనివారం స్థానిక పోస్టుఆఫీస్ రోడ్డులో నిర్వహిస్తున్నట్లు కృష్ణ వీరాభిమాని గొన్నాభక్తుల కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణ మృతికి సంతాప సభ ఏర్పాటు చేసి నారాయణ సేవ (అన్న సమారాధన) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభిమానులు, పట్టణ వాసులు పాల్గొనాలని కోరారు.

ఎస్.సి.కమిషన్ ఛైర్మన్ నేడు జిల్లాకు రాక

విశాలాంధ్ర - విజయనగరం : రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ శనివారం జిల్లాలో పర్యటిస్తున్నారు. కమిషన్ ఛైర్మన్ శనివారం ఉదయం 11 గంటలకు చీపురుపల్లి చేరుకొని నీలికవాతు కార్యక్రమంతో పాటు, రాజ్యాంగ దినోత్స వంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు అరకు బయలుదేరి వెళ్లనున్నారు.

అన్ని కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవం జరపాలి

విశాలాంధ్ర - విజయనగరం : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం జరపాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్య కుమారి ఆదేశించారు. ఉదయం 11 గంటలకు రాజ్యాంగ పీఠికను చదివి ప్రమాణం చేయాలని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో వున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు ఉదయం 10.30 గంటలకు రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొనేందుకు కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంకు చేరుకోవాలన్నారు.

ఆర్.వెంకమ్మపేటలో 'గడపగడపకు మనప్రభుత్వం'

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని అర్ వెంకంపేట సచివాలయంలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మూడవ రోజున నిర్వహించారు. గ్రామంలోగల ప్రతీ ఒక్కఇంటికి వెళ్లి ప్రజలను కొను ప్రభుత్వ అభివృద్ధి పనులు తెలిపారు. ఇంకా చేయాల్సిన పనులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ పెంట శ్రీదేవి, నాయకులు పెంట శ్రీనివాస రావు, పెంట అప్పారావు, పెంట రామారావు, అర్.త్రినాథ, వి.సత్యన్నారాయణ, కార్యకర్తలు, గ్రామ పెద్దలు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు.ప్రభుత్వం అందజేస్తున్న 32 రకాల పథకాలలో ఏ ఒక్కటి పొందలేక పోతున్న వారివివరాలను అడిగి తెలుసుకుని వారికి అర్హత మేరకు రానున్న కాలంలో సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జడ్పీటీసీ మామిడిబాబ్జీ, మండలపార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, బి.శ్రీరాములు నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు పోలఈశ్వర నారాయణ, అంబటి కృష్ణం నాయుడు, ఆర్వీ, రత్నాకర్, ఎస్ రామకృష్ణ, వెంకట అప్పలనాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండలఅధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - వేపాడ/కొత్తవలస : పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించడం సి.యం వైయస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మండలంలోని కాటకాపల్లి సచివాలయ పరిధిలో 124వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. అనంతరం ఆయన ప్రతీ ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలు అమలుపై అరా తీశారు. ప్రతీ గడపలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అమలుపట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వాలంటీర్లు ద్వారా సక్రమంగా అందుతున్నాయని అవ్వ, తాతలు, చెప్పడంతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. కుల, మత, భేదాలు లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ తన సొంత కుటుంబంల చూస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు,గుమ్మడి సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ పీతల కృష్ణ, చినరావుపల్లి సర్పంచ్ బూసాల దేముడు, ఎంపిటిసి పరదేశి నాయుడు, కళ్ళెంపూడి వెంకట్రావు, మిడతాన వెంకటరావు, అడిగర్ల సంతోష్, చిన్నం నాయుడు, ఐతంశెట్టి అనిల్, జామి సాల్మన్ రాజు, కసిరెడ్డి శ్రీను, జగ్గన్న దొర, సోంబాబు సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం శాంపిల్ పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం : జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండల వ్యవసాయ అధికారి అవినాశ్ పలు గ్రామాలలో రైతులు నూర్చినధాన్యంవద్దకు టెక్నికల్ అసిస్టెంట్ మరియు గ్రామవ్యవసాయ సహాయకులుతో కలసివెళ్లి ధాన్యం నిల్వలునుండి శాంపిల్ తీసు కొని ఐదు నాణ్యత ప్రమాణాలు అనుగుణంగా తయారు చేయాలనీ సూచించారు. ఇందులో అతి ముఖ్యం గా తేమ శాతం 17శాతం లోపు ఉండాలని తెలియచేసారు.. అలాగే రైతులు ధాన్యం నూర్చిన తరువాత శాంపిల్ పరీక్ష జరిగి నాణ్యత బాగుంటే వెంటనే వారికి గోనె సంచులు ఇస్తూ ధాన్యం సిద్ధంచేయమని గ్రామ వ్యవసాయ సహాయకులు ఒక తేదీ ఇస్తారు ఆరోజు రైతు ధాన్యం లను హమాలీ సహాయం తో బస్తాలు ఎక్కించి వెయిట్ బ్రిడ్జిపై వాటిని తూసి ట్రక్ షిట్ రైతుకి ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు మిల్లర్లుని సంప్రదించవల్సిన అవసరంలేదన్నారు.తూసిన సరుకుని కస్టోడియన్ ఆఫీసర్ వాటిని మిల్లులో దించే ఏర్పాట్లుచేస్తారనిచెప్పారు. మండలంలో అన్ని రైతుభరోసా కేంద్రం లో పిపిసి సిబ్బందిమరియు50వేలగోనె సంచులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఒకవేళరైతు తనస్వంతంగా గోనెసంచులు హమాలీలు, రవాణాఖర్చులు పెట్టుకుంటే ఆపైకం రైతుల ఖాతాలో 21 రోజులులో ధాన్యండబ్బులతో ఈమొత్తం వేయడం జరుగుతుందన్నారు బళ్లాకృష్ణాపురంలో నడిమింటి రామకృష్ణ ధాన్యం శాంపిల్ పరిశీలించగా, తేమశాతం 11.7ఉండగా, చెత్తచెదారంలేకుండా బాగా తయారు చేసారని తెలియచేసారు. ఈకార్యక్రమం లో రైతులు గ్రామవ్యవసాయ సహాయకులు టెక్నికల్ అసిస్టెంట్ లు డిజిటల్ అసిస్టెంట్‌లు రైతులు పాల్గొన్నారు.

ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితిపై చంద్రబాబునాయుడు ఆరా

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి, పలు రాజకీయ అంశాలను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రామ్ ప్రసాదును ఆరా తీశారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమరావతిలోని పార్టీ కార్యాలయంలో చంద్రబాబును కలిసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పార్టీ పరిస్థితి పైన, నాయకుల పనితీరు, పలు అంశాల పైన చర్చించామని లలితకుమారి వెల్లడించారు.

తాగునీటి సమస్య నివారణకు చర్యలు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలోని తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపిడిఓ జావిద్ అన్నారు శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలగవలస పంచాయతీ సంధివలస గ్రామంలో తాగునీటి సమస్య ఉందని ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బసవరాజుకు సమస్యను తెలియజేయడం జరిగింది అన్నారు. సంధివలసలోని తాగునీటికి ఇబ్బందులేకుండా బోర్ ను మరమ్మత్ చేసి నీరును గిరిజన ప్రజలకు అందించారు. చెప్పిన వెంటనే నీటి సమస్యను పరిష్కారం చేసిన ఎంపీడీవో అకిప్ జావిద్ కు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బసవరాజుకు గిరిజన ప్రజలు అభినందనలు తెలిపారు .మండలంలో ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లయితే తక్షణమే విషయాన్ని కార్యాలను తెలియజేసినట్లయితే సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడతామని తెలిపారు.

ఆశ్రమ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర - సీతంపేట : ఐటీడిఏ పరిధిలో గల మల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నారాయణ మాస్టర్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న పథకాలు, మెనూ, విద్య పై చర్చించినట్లు తెలిపారు. విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు తమది బాధ్యతని మీరు పిల్లలను పాఠశాలలకు పంపించండని ప్రధానోపాధ్యాయుడు నారాయుడు మాస్టారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీధుల్లో కాలువలను శుభ్రం చేయండి

విశాలాంధ్ర - సీతానగరం : మండలములోని పెదభోగిలి మేజర్ గ్రామ పంచాయితీలోని పెరభోగిలి రెల్లివీదిలో కాలువాల్లో పెద్ద ఎత్తున పారిశుధ్య నిల్వలు పేరుకుపోయి దోమలు వల్ల అనారోగ్యానికి గురవుతున్నట్లు వీధిలో నివసిస్తున్న మహిళలు, ప్రజలు అవేదన వ్యక్తం చేశారు. నివసిస్తున్న ఇళ్లవద్ద బురద, చెత్తాచెదారం, మురుగునీరు వల్ల ఇబ్బందులు తొలగించి పరిశుభ్రం చేయాలని వారంతా పెదభోగిలి ఈఓ వెంకటరావుకు వినతి పత్రాన్ని అందజేశారు.

మాలల హక్కుల కోసం ఉద్యమించాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి : మాలలు అన్ని రంగాల్లో ఎదిగిపోయారని, వారికి కల్పించిన రిజర్వేషన్లు తీసివేయాలని రాజకీయ పార్టీలు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించడంపై మాలలంతా ఉద్యమించాలని మాలమహానాడు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి లోగిశ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మద్యానం 12 గంటలకు చీపురపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లోగిశ మాట్లాడుతూ పెత్తదారి రాజకీయ పార్టీలు అన్ని ఏకమై మాల కులస్తులు సామాజిక, దార్మిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బాగా ఎదిగిపోయారని వారికి రిజర్వేషన్లు తీసి వేయాలని దక్షిణాది రాష్ట్రాలలో ఉద్యమాలు చేయడం దారుణమని అన్నారు. కొంత మంది ఉద్యోగాలు పొందడం, రాజకీయాల్లో ఉన్నతంగా ఉండడం వలన దేశంలో మల లంతా గొప్పవారు అయిపోయారని బావి0చడం సరికాదన్నారు. మాలలకు రిజర్వేషన్లు తీసవేయాలని పార్లమెంట్‌లో ఓటు వేసిన అన్ని పార్టీలకు తగిన బుద్ధి చెబుతా మన్నారు. అనంతరం కార్యకర్తలకు అంబెద్కర్ చిత్ర పటంతో కూడిన మాల మహానాడు 'టీ షర్టును' ఆవి ష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మలమహానాడు జిల్లా కార్యదర్శి చీడి రామకృష్ణ, చీపురవల్లి నియోజకవర్గ మాల మహానాడు అద్యక్షులు దమరసింగి సింహచలం, జిల్లా కార్యవర్గ సభ్యులు దమరసింగి ఈశ్వరావు, గరివిడి మండల ప్రదాన కార్యదర్శి దమరసింగి అప్పరావు, గరివిడి మండల అద్యక్షులు దమరసింగి రామారావు, జిల్లా కార్యదర్శి కె. సత్యనారాయన తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ఓటుహక్కు

విశాలాంధ్ర - విజయనగరం : అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఓటుహక్కు కల్పించడానికి కృషి చేస్తున్నామని, ఛీఫ్ ఎలక్ట్రోలర్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఆయన శుక్రవారం జిల్లాలో పర్యటించారు. జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-2023 ప్రక్రి యపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కొత్త ఓటర్లపై దృష్టి పెట్టామని చెప్పారు. వయసు 17 నుంచి 19 ఏళ్ల ఉన్నవారి విరాలను సేకరించి, వారందరికీ ఓటుహక్కు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా విద్యాసంస్థల్లో పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థులను చైతన్యం చేస్తున్నామని చెప్పారు. స్థిర నివాసం లేని, ఇళ్ల లేనివారికి కూడా ఓటు హక్కు కల్పించనున్నట్లు తెలిపారు. రైల్వేస్టేషన్లు, బస్ స్టాండ్లు, దేవాలయాలు తదితర ప్రదేశాల్లో నివాసం ఉండే గూడులేని వారికి కూడా ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తున్నా మన్నారు. వారు రాత్రి సమయంలో నిత్యం ఎక్కడ నిద్రపోతారో గుర్తించి, ఆ అడ్రస్‌నే ప్రాతిపదికగా తీసుకొని ఓటు హక్కు కల్పిస్తామని చెప్పారు. అలాగే సవర, గదబ తదితర ఆదివాసీల్లో 18 ఏళ్లు పైబడిన ప్రతీఒక్కరికీ శతశాతం ఓటుహక్కు కల్పిం చాలన్నది తమ లక్ష్యమన్నారు. ఇలాంటి గిరిజన తెగల జనాభా పార్వతీపురం మన్యం జిల్లాలో సుమారు 10 శాతం వరకు ఉంటుందని, విజయనగరం జిల్లాలో 9వేల మంది వరకు ఉన్నారని తెలిపారు. వీరికి ఓటుహక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సిఇఓ చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతి రావు, ఆర్‌డిఓలు ఎంవి సూర్యకళ, శేష శైలజ, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల నిర్వహణ నిధులు సిద్ధం : డీఈఓ లింగేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - వేపాడ : జిల్లాలోని అన్ని పాటశాలల నిర్వహణకు సంబంధించిన నిధులు సిద్ధంగా ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలం లోని ఆదర్శ పాఠశాల, డాక్టర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాటశాలలో ఆవరణలో పేరుకు పోయిన తుప్పలు డొంకలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయా పాఠశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ సోమవారం నాటికల్లా స్కూలు ఆవరణలో గల పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. అలాగే ప్రహరీ గోడ వెంబడి ఫలసాయం, నీడనిచ్చేమొక్కలను కూడా నాటాలన్నారు . ప్రహరీ గోడ గేట్లను కూడా అమర్చ దానికి చర్యలు చేపడతామన్నారు. అనంతరం గురు కులం పాఠశాలను సందర్శించారు. స్కూలు ఆవరణను పరిశీలించారు. ఆవరణలో గల తుప్పలను వెంటనే తొలగించి విద్యార్థులు విష సర్పాల బారిన పడకుండా చూడాలన్నారు. స్కూలు ఆవరణంతా ప్లే గ్రౌండ్ మాదిరిగా మార్చాలన్నారు. శాశ్వితంగా తుప్పలు డొంకలు మొలకెత్త కుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అందు కోసం నిధులు మంజూరుకు సిద్ధంగా ఉందని ఇంజినీరింగ్ అధికారులతో అంచనా నివేదికను వేయించి సమర్పిస్తే రెండు మూడు వారాల్లో మంజూరు చేస్తామన్నారు . అలాగే ప్రిన్సిపాల్ ఉషారాణి స్కూలు టీచర్లుతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ విద్యార్థులను ఆంగ్ల భాషలో ప్రావీన్యులను చేయాలన్నారు. క్రీడలతో పాటు గుణాత్మక విద్య లోను రాణించేలా చూడాలన్నారు. మరో రెండు మూడు వారాల్లో స్కూలు సందర్శనకు వస్తానని అప్పటికి అన్ని విధాలా మార్పులు కనిపించాలని డిఈఓ లింగేశ్వర రెడ్డి ఆదేశించారు. ఈ సందర్శనలో ఆయన వెంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు, కిరణ్ ఆయా స్కూళ్ల టీచర్లు పాల్గొన్నారు.